పథకాలకు ఆకర్షితులై.. బీఆర్ఎస్‌లో చేరిక

- ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్ డివిజన్లలో ముమ్మరంగా ప్రచారం

కాప్రా, అక్టోబర్ 15 : ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీల పట్ల విశ్వాసం సన్నగిల్లి ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్, ఆ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఆదివారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన దేవేందర్ సుమారు 40 మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌లో చేరిన టీజేఎస్ కార్యకర్తలు

మల్లాపూర్ డివిజన్‌లో టీజేఎస్ నాయకుడు వేల్పుల సురేశ్ ఆయన వెంట పలువురు కార్యకర్తల బృందం ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు, ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.

మల్లాపూర్ డివిజన్‌లో ప్రచారం

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. మల్లాపూర్, గోకుల్‌నగర్ కాలనీల్లో పాదయాత్ర నిర్వహించి.. ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితోపాటు నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో టీజేఎస్ నుంచి వేల్పుల సురేశ్‌ను, ఇతర కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

రామంతాపూర్ ఇంటింటా ప్రచారం..

రామంతాపూర్, అక్టోబర్ 15 : ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జనప్రియ అపార్టుమెంట్, శ్రీరామకాలనీ, తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. భారీ మెజార్టీతో బండారు లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ ముత్యాల నర్సింహ, కొప్పు నర్సింగ్‌రావు, మధుసూదన్‌రెడ్డి, సంపత్‌రావు పాల్గొన్నారు.

మల్లాపూర్ గోకుల్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

రామంతాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏఎస్‌రావునగర్ డివిజన్, రాధిక చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ పావనీమణిపాల్‌రెడ్డి, తదితరులు

మల్లాపూర్‌లో టపాసులు కాలుస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో..అన్నివర్గాలకు న్యాయం

'ఉప్పల్'లో బీఆర్ఎస్ శ్రేణుల మిన్నంటిన సంబురాలు.. సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

కాప్రా, అక్టోబర్ 15: రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదివారం రాష్ట్రప్రజలకు మరిన్ని ప్రయోజనాలను కలుగజేస్తూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయడం పట్ల కాప్రాసర్కిల్ పార్టీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఇందిరానగర్ చౌరస్తాలో డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, మిఠాయిలు పంచి, బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. మ్యానిఫెస్టో పేద ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు, అన్నివర్గాలకు ప్రయోజనకారిగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేస్తూ కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని వ్యాఖ్యానించారు. మల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచాకాల్చి సంబురాలు జరుపుకున్నారు.

అన్నివర్గాల నుంచి హర్షం..

చర్లపల్లి, అక్టోబర్ 15: బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోపై అన్నివర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఉప్పల్ నియోజకవర్గ పరిధి ఏఎస్‌రావునగర్ రాధిక చౌరస్తాలో, చర్లపల్లి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, చర్లపల్లి డివిజన్ పరిధి చక్రీపురం చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేర్‌మణెమ్మ, రజితారెడ్డి, రాజేశ్వరి, సత్తెమ్మ, బాల్ నర్సింహా, సురేందర్‌రావు, సింగం రాజు, రాజిరెడ్డి, నాగేశ్వర్‌రావు,నర్సింహా, మొగులయ్య, గుమ్మడి యాకయ్య, సురేందర్‌చారి, విల్సన్, గోవర్ధన్, లిఖిన్, హరినాథ్‌రెడ్డి, రహీం, మల్లేశ్‌యాదవ్, నందు, రాజేశ్వర్ రావు, ఉమేశ్, కార్తీక్, మహేశ్, అజిత్, పవన్‌పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్, చక్రీపురం చౌరస్తాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్నన బీఆర్ఎస్ నేతలు

హెచ్‌బీకాలనీలో సంబురాలు జరుపుకుంటున్న కార్పొరేటర్ ప్రభుదాస్, బీఆర్ఎస్ శ్రేణులు

బాలాత్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు

ఉప్పల్, రామంతా పూర్, హబ్సిగూడ, తదితర ప్రాంతాల్లో ఆదివారం దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న కట్టమైసమ్మ, గోఖలేనగర్ ఊరపోచమ్మ దేవాలయంలో అమ్మవారు బాలాత్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే.. కుంకుమార్చనలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఊరపోచమ్మ అమ్మవారి దేవాలయ చైర్మన్ కక్కిరేణి హరీశ్, బండారు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

– రామంతాపూర్, అక్టోబర్ 15

కాప్రా డివిజన్ సాయిబాబానగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కాప్రాలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం..

కాప్రా, అక్టోబర్ 15: ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాప్రా డివిజన్ సాయిబా బానగర్ లో ఆదివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ముందుగా సాయిబాబానగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు.. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థి ంచారు. బీఆర్ఎస్ మహిళా నేతలు కూడా మహిళలను, వృద్ధులను పలుకరిస్తూ ప్రచారంలో పాల్గొనడం విశేషం. కాప్రా డివిజన్‌లో మూడవ రోజు జరిగిన ప్రచారంలో కాప్రా డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సుడుగు మహేంద ర్‌రెడ్డి, గిల్బర్ట్, ఎన్.మహేశ్, బైరి నవీన్‌గౌడ్, వెంక టేశ్, భాస్కర్‌గౌడ్, శ్రీకాంత్, కొండల్‌గౌడ్, వస్త్రాల వెంక టేశ్, రవీందర్‌రావు, మచ్చపాండు, మల్లేశ్ వంశరాజ్, సోమ్‌నాథ్, ఇంద్రయ్య, రాజు వంశరాజ్, శివకుమార్, ఎం.భిక్షపతి, దామోదర్, భిక్షపతి, ఎం.డీ. గౌస్, ఎండీ అలీ, రఫీక్, నాగరాజు, శ్రీనివాస్, దేవి, సుజాత, మాధురి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం ..



చర్లపల్లి, అక్టోబర్ 15 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని వీఆర్ కాలనీలో ఆమ్మవారికి పూజలు నిర్వహించి.. నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్నామని, డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీ అం దించేందుకు ప్రచారంను ముమ్మరం చేశామన్నారు. ప్రజల సంక్షేమం కోసం 2023 ఎన్నికల మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ రూపొందించారని, వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, కనకరాజు గౌడ్, ప్రభుగౌడ్, బండి నర్సింగ్, సానెం రాజుగౌడ్, ధనుంజయ్య, అల్వా లక్ష్మారెడ్డి, గణేశ్, మురళి, కొమ్ము రమేశ్, కొమ్ము సురేశ్, విశ్వనాథ్, వెంకట్‌రెడ్డి, భానుచందర్, కోటిరెడ్డి, శ్రీను, నజీర్, శ్యామ్‌సుందర్, పెద్దపల్లి రాజు, నెమూరి సాయికిరణ్, సాగర్‌గౌడ్, తన్వీర్, పుష్పలత, లలిత, సత్తెమ్మ, అలీ, రవికుమార్, నారాయణరెడ్డి, నర్సింహారావు, శ్రీనివాస్, ఆనంద్, సత్తెమ్మ, నరేశ్ పాల్గొన్నారు.